బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

వెంకటేశ్వర్లబావి బోనాల ఉత్సవాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గువ్వల

అమ్రాబాద్, ఆగస్టు 21 : మండలంలోని వెంకటేశ్వర్లబావి గ్రామంలో బుధవారం జరిగిన బోనాల ఉత్సవాలలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామదేవతకు పూజలు నిర్వహించి బీఆర్ఎస్ కార్యకర్తలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సమ్మె బాటలో ఆరోగ్య మిత్రలు

నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఆరోగ్య మిత్రలు

నల్ల బ్యాడ్జీలతో నిరసన

నాగర్‌కర్నూల్, ఆగస్టు 21 : రాజీవ్‌ఆరోగ్యశ్రీ పథకం కింద పనిచేస్తున్న ఆరోగ్య మిత్రలు సమ్మెబాట పట్టారు. తొలిరోజు బుధవారం నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. ఆరోగ్యమిత్రలు సమస్యలపై ఆరోగ్యశ్రీట్రస్ట్ సమ్మెపై నోటీసు ఇచ్చి 15రోజులు గడుస్తున్నా ఆరోగ్యశ్రీ ట్రస్టు అధికారులు, సీఈవో ఇప్పటివరకు చర్చలకు పిలవకుండా తాత్సారం చేస్తూ నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. 17ఏండ్లుగా అతికష్టపు జీతంతో పనిచేస్తున్నామని, చేసేది కంప్యూటర్ పని ఇచ్చే జీతం ఫోర్త్ క్లాస్ క్యాడర్ జీతం అని మండిపడ్డారు. డీపీవో క్యాడర్‌ను కల్పించాలని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించడం లేదన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ఇందులో పనిచేస్తున్నటు మిత్రలపై ప్రభుత్వ, వైద్యారోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ, సీఎం రేవంత్‌రెడ్డి, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోవడంతో సమ్మెకు దిగినట్లు పేర్కొన్నారు. ఆరోగ్య మిత్రలకు డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ క్యాడర్ కల్పించి జీవో 60 ప్రకారం వేతనం 22 వేల 750 ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీతభత్యాలు ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా కాకుండా నేరుగా ట్రస్టుద్వారా చెల్లించాలని, రాబోయే పీఆర్‌సీలో కనీస వేతనం రూ.35వేలతోపాటు టీఏ, డీఏ సౌకర్యం కల్పించాలని, సెప్లింగ్‌విధానం రద్దు చేయాలని, విధి నిర్వహణలో మరణించిన ఉద్యోగికి ఎక్‌గ్రేషియా కల్పించాలని, ఉద్యోగలందరికీ హెల్త్‌కార్డుసౌకర్యం కల్పించాలన్నారు.

కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కుర్మయ్య, మహేష్, పరశురాములు, పారిజాత, సుజాత పాల్గొన్నారు.

వృద్ధులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలి

వృద్ధాశ్రమంలో ఆహారాన్ని పరిశీలిస్తున్న జడ్జి సబిత

బిజినేపల్లి, ఆగస్టు 21 : వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఆశ్రమం సిబ్బందికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, జడ్జిసబిత అన్నారు. బుధవారం బిజినేపల్లి సమీపంలోని లూర్దునగర్ కాలనీలో ప్రశాంత నిలయాన్ని ఆమె సందర్శించారు. అక్కడ ఉన్న వృద్ధులతో మాట్లాడి యోగక్షేమాలు, సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆశ్రమ గదులు, హాల్, పరిసరాలను పరిశీలించారు. అనంతరం వారికి అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. కార్యక్రమంలో తాసీల్దార్ శ్రీరాములు, ఎస్సై నాగశేఖర్‌రెడ్డి, మధుసూదన్ రావు, పూర్ణిమ, దేవిక, కేశవరెడ్డి, రాజు, బాల్‌రాజు ఉన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలి

- సమావేశంలో సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాన్‌వెస్లీ

అచ్చంపేట, ఆగస్టు 21 : రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ వర్తింపచేయాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో సీపీఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశంలో జాన్‌వెస్లీ మాట్లాడుతూ రుణమాఫీలో షరతులు విధించి రైతులకు అన్యాయం చేయడం సరైందికాదన్నారు. ఇచ్చిన హామీ మేరకు అందరు రైతులకు వర్తింపజేయాలన్నారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సీపీఎం పార్టీ పోటీ చేస్తుందన్నారు. గత నెల రోజులుగా సీపీఎం గ్రామాల్లో సమస్యలపై సర్వే చేశామని, సమస్యల సాధనకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు పోరాటాలు చేయాలన్నారు. సమస్యలను గుర్తించి సంబంధిత కార్యాలయాల వద్ద నిరసనలు, వినతిపత్రాలు ఇవ్వడం లాంటి కార్యాచరణ ప్రారంభించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, కార్యవర్గ సభ్యులు దేశ్యానాయక్, శ్రీను, కందికొండగీత, ఆంజనేయులు, ఆయా మండలాల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వర్షానికి విరిగిన చెట్లు

రోడ్డుపై విరిగిన చెట్టు

తాడూరు, ఆగస్టు 21 : మండల పరిధిలోని గోవిందాయిపల్లి, ఎట్టిధర్‌పల్లి గ్రామాల మధ్యన బుధవారం ఉదయం కురిసిన వర్షానికి రోడ్డు పక్కనే ఉన్న చెట్టు విరిగి రోడ్డుపై పడడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. వర్షానికి ఆయాగ్రామాల్లోని చెరువు, కుంటలోకి నీరు భారీగా వస్తుందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెట్టును గ్రామస్తుల చొరవతో విరిగిన చెట్టును రోడ్డుపై నుంచి తొలగించి యథావిధిగా వాహనాల రాకపోకలు కొనసాగాయి.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.

NT-325792-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

రుణమాఫీ కోసం ప్రభుత్వమెడలు వంచుదాం

- నేటిధర్నాకు రైతులు అధికసంఖ్యలో హాజరుకావాలి
- ప్రెస్‌మీట్‌లో బీఆర్ఎస్ నాయకులు

కల్వకుర్తి, అగస్టు 21 : ఎన్నికలకు ముందు అర్హులైన ప్రతిరైతుకు రూ.2లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ గద్దెనెక్కినంకా రైతులను నిలువునా మోసం చేసిందని మున్సిపల్ చైర్మన్ ఎడ్మసత్యం ఆరోపించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నేతలతో కలిసి వారు మాట్లాడారు. రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దారుణంగా వంచించిందని మండిపడ్డారు. రేషన్‌కార్డును ప్రామాణికంగా తీసుకుని రుణమాఫీ విషయంలో రైతులను మోసం చేసిన రాష్ట్ర ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకు గురువారం ఈనెల 22న కల్వకుర్తి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద రైతులతో ధర్నా కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ధర్నా కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరువుతున్నారన్నారు. ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ధర్నా కార్యక్రమానికి రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. దాదాపు 60 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, రుణమాఫీ కాని రైతులందరు ధర్నాకు వచ్చి ప్రభుత్వ కుటిల నీతిని ఎండగట్టాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ షాహెద్, కౌన్సిలర్లు సూర్యప్రకాశ్‌రావు, సైదులుగౌడ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

నేడు మాజీఎమ్మెల్యే బీరం ధర్నా

కొల్లాపూర్, ఆగస్టు 21 : ఎన్నికల ముందు అర్హత కల్గిన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీఇచ్చి ఇప్పుడు అడ్డగోలు ఆంక్షలతో రైతులకు రుణమాఫీ చేయకుండా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి సైరన్ మోగించారు. గురువారం రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేస్తూ కొల్లాపూర్ పట్టణంలోని ధర్నా నిర్వహిస్తున్నట్లు బుధవారం ఆయన విలేకర్లతో తెలిపారు. అన్ని నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ శ్రేణులు ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పచ్చిగా మోసం చేసిందని ఆగ్రహించారు. నియోజవర్గం పరిధిలోని వేలాది మంది రైతులకు అర్హత ఉన్న రుణమాఫీ చేయకుండా రాజకీయం చేశారని విమర్శించారు. క్రాప్‌లో ఖాతా కల్గిన ప్రతిరైతుకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా రైతులకు రుణమాఫీ చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో భారీఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఆయన హెచ్చరించారు.

వెల్దండలో...

వెల్దండ, ఆగస్టు 21 : నేడు కల్వకుర్తి పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రుణమాఫీపై రైతుధర్నా చేపడుతున్నట్లు బీఆర్ఎస్ మండల నాయకుడు చల్లా మధుసూదన్‌రెడ్డి బుధవారం ప్రకటనలో తెలిపారు. కల్వకుర్తి పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద ఉదయం 10 గంటలకు చేపట్టే రైతుధర్నాకు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

ధర్నాకు హాజరుకానున్న గువ్వల

అచ్చంపేట, ఆగస్టు 21 : కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేయడంపై నిరసనగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం అచ్చంపేట నియోజకవర్గ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నారు. అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు చేపట్టాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు ప్రకటనలో పిలుపునిచ్చారు. రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అవలంభిస్తున్న మోసపూరిత విధానాలు, ఎండగట్టేందుకు బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన పోరాటాలు చేస్తుందన్నారు. ఆయా మండలాల్లో జరిగే ధర్నాలో గువ్వల బాలరాజు పాల్గొంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు కాంగ్రెస్ మెడలు వంచి ప్రజలు, రైతులకు న్యాయం జరిగేవరకు బీఆర్ఎస్ పోరాడుతుందని తెలిపారు. అన్ని మండల కేంద్రాల్లో పార్టీశ్రేణులు, నాయకులు, కార్యకర్తలు ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా

వంగూరు, ఆగస్టు 21 : అర్హులైన రైతులకు రుణమాఫీ కాకపోవడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్రకమిటీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం మండలకేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు గణేష్‌రావు, నాయకులు అంకు సురేందర్,అంజీలు బుధవారం ప్రకటనలో తెలిపారు.

కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు హాజరవుతురన్నారు. బీఆర్ఎస్ మండల, గ్రామ నాయకులతోపాటు కార్యకర్తలు, రైతులు పెద్దెత్తునా హాజరుకావాలని వారు కోరారు.

పకడ్బందీగా ఎల్ ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్నీని నిర్వహించాలి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సంతోష్

- ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలి
- కలెక్టర్ సంతోష్

నాగర్‌కర్నూల్, ఆగస్టు 21 : జిల్లాలో నాన్ లేఅవుట్ భూముల క్రమబద్ధీకరణకోసం దరఖాస్తు చేసుకున్న అవుట్ ఎల్ఆర్ఎస్ ప్రక్రియకు పర్యవేక్షణ బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ దేవసహాయంతో కలిసి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల క్రమబద్ధీకరణపై రెవెన్యూ, పంచాయతీరాజ్, సాగునీటి పారుదల, మున్సిపల్ అధికారులకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ హాజరై మాట్లాడుతూ..క్షేత్రస్థాయిలో పర్యటనలు చేసి ప్రభుత్వ భూములను కాపాడాలని, దరఖాస్తులు న్యాయబద్ధంగా ఉన్న వాటిని గుర్తించి రెగ్యులరైజ్ చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వానికి నష్టం వాటిల్లకుండా భూముల రెగ్యులరైజ్‌కు పూర్తిస్థాయి పత్రాలు న్యాయబద్ధంగా ఉన్న వాటిని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. జిల్లావ్యాప్తంగా 2020 సంవత్సరం నాటికి దరఖాస్తు చేసుకున్న 67,603 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పర్యటించి న్యాయబద్ధమైన వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామపంచాయతీల పరిధిస్థాయిలో 23,609 దరఖాస్తులు నాలుగు మున్సిపాలిటీలో 43,994 దరఖాస్తులున్నాయని తెలిపారు. దీనికి సంబంధించి అవసరమైన సహాయ సహకారాలు జిల్లాస్థాయి నుంచి అందిస్తున్నారన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు సంబంధించి అనుసరించాల్సిన విధివిధానాలనుసరించి న్యాయపరమైన దరఖాస్తుల రెగ్యులరేషన్ ప్రక్రియ మొదలుపెట్టాలని నిర్ణయించామన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల స్క్రూట్నీని సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సపోర్టుసిస్టం అధికారులకు పూర్తిస్థాయిలో అందిస్తామన్నారు. 2020నాటి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రభుత్వానికి నష్టం కలగకుండా అధికారులు తీసుకోవాలని సూచించారు. గ్రామ, మున్సిపాలిటీల పరిధిలోని ప్రతిగ్రామానికి మున్సిపాలిటీ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, నీటిపారుదల శాఖ అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ముందుగా సీజీజీ(సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్) ద్వారా ఆన్‌లైన్‌లో ఫిట్టర్ చేసే సమయంలో సందేహాలు ఉంటే పూర్తిస్థాయి పత్రాలకోసం దరఖాస్తుదారులకు సమాచారం అందించాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ మొదటిదశలో సర్వేనెంబర్ల వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/ మున్సిపాలిటీలలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్ నీటిపారుదలశాఖ అసిస్టెంట్ ఇంజినీర్లతో ఏర్పాటు చేసిన బృందాలు, క్షేత్రస్థాయి పరిశీలనచేసి జీపీఎస్ ద్వారా సదరు భూమి కోఆర్డినెన్స్ పక్కాగా నమోదు చేయాలన్నారు. అదేసమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్‌జోన్, నాలా, చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్‌ల్యాండ్ పరిధిలోవి కావని దృవీకరించాలన్నారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ధృవీకరణ కోసం రేపటినుంచి ప్రత్యేకడ్రైవ్ చేపట్టి రాబోయే 3 నెలల వ్యవధిలో ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. సమావేశంలో డీపీవో రామ్మోహన్‌రావు, జిల్లా టౌన్‌ప్లానింగ్ అధికారిశేఖర్, కమిషనర్లు పాల్గొన్నారు.

ఈవీఎంలను గోదాంకు తరలింపు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 21 : పార్లమెంట్ ఎన్నికల్లో వినియోగించిన నాగర్‌కర్నూల్, కొల్లాపూర్, అచ్చంపేట, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన 885 ఈవీఎంలను తిరిగి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాంకు బుధవారం తరలించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రక్రియ ముగిసి 50రోజులు పూర్తయినందున ఈ ఎన్నికపై రాజకీయంగ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. దీంతో జిల్లాఎన్నికల అధికారి కలెక్టర్ సంతోష్ బుధవారం వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పోటీచేసిన అభ్యర్థుల సమక్షంలో జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూములను కలెక్టర్ సందర్శించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతారామారావు, కాంగ్రెస్ ప్రతినిధిగా హబీబ్, గడ్డం విజయ్, టీడీపీ తరపున బాలకృష్ణ, వైఎస్ఆర్ పార్టీ తరపున హుస్సేన్, బీఎస్పీ నుంచి రామకృష్ణ పాల్గొన్నారు.

మహిళలు స్వశక్తితో ఎదగాలి

నాగర్‌కర్నూల్, ఆగస్టు 21 : మహిళలు స్వశక్తితో ఎదగాలని కలెక్టర్ సంతోష్ అన్నారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళాశక్తి పథకం ద్వారా పాడి గేదెలు పెరిటి కోళ్ళ పెంపకంపై మండలస్థాయి సెర్ప్, మెప్మా అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా జిల్లాలో పాడి పశువుల పెంపకం, పెరటికోళ్ళ పెంపకాన్ని విస్తృతంగా చేపట్టాలని, గ్రామీణ మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్వహించే ప్రతి పనిలో మహిళా సంఘాలు భాగస్వాములు కావాలన్నారు. కలెక్టరేట్‌లో మహిళా శక్తి క్యాంటిన్ ఏర్పాటు చేశామని, నేడు నిర్వహించిన సమావేశాలలో క్యాంటిన్ నుంచి దాదాపు రూ.15 వేల వరకు వాటర్ బాటిళ్ళు, టీ, బిస్కెట్లను తీసుకురావడంతో మహిళలకు చేయూత అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి చిన్న ఓబులేసు, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్‌రావు, జిల్లా పాడి పరిశ్రమ అభివృద్ధి అధికారి ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుతో మూడు ఆవులు మృతి

ఉప్పునుంతల, ఆగస్టు 21 : పిడుగుపాటుకు గురై మూడు జెర్సీ ఆవులు మృతిచెందిన ఘటన తాడూర్‌లో మంగళవారం రాత్రి చోటుచేసుకున్నది. బాధితుని కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన బూరం విష్ణు తనకు చెందిన మూడుజెర్సీ ఆవులను మంగళవారం సాయంత్రం పొలంలో చెట్టుకు కట్టేసి ఇంటికొచ్చాడు. రాత్రి 10గంటల సమయంలో పిడుగుపాటుకు గురై ఆవులు మృత్యువాతపడ్డాయి. వీటి విలువ రూ.2.50లక్షల ఉంటుందని బాధితుడు తెలిపారు. బుధవారం ఆర్ఐ పద్మ సంఘటనా స్థలానికి వెళ్లి పంచనామ నిర్వహించారు.

వివాహానికి ఆర్థికసాయం

తిమ్మాజిపేట, ఆగస్టు 21 : మండలంలోని చేగుంటలో నిరుపేద కుటుంబానికి చెందిన అమ్మాయి వివాహానికి వ్యాపారవేత్త సురేందర్‌రెడ్డి ఆర్థికసాయాన్ని అందజేశారు. బుధవారం గ్రామానికి చెందిన గొడుగుకవిత వివాహానికి రూ.10వేలను బీఆర్ఎస్‌నేత గడ్డం చెన్నయ్య, వెంకట్‌రెడ్డి, కృష్ణారెడ్డిలు వారి ఇంటికెళ్లి అందజేశారు.

నల్లబెల్లం పట్టివేత

కొల్లాపూర్, ఆగస్టు 21 : నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం రవాణా అవుతుందన్న సమాచారం మేరకు బుధవారం కొల్లాపూర్ బస్టాండ్‌వద్ద కాపుకాసి డీసీఎం బండిని పట్టుకున్నారు. డీసీఎంను తనిఖీ చేయగా 616 కేజీల నల్లబెల్లం ఉన్నట్లు గుర్తించినట్లు ఎక్సైజ్ ఇనస్పెక్టర్ నాగిరెడ్డి, జిల్లా టాస్క్‌ఫోర్స్ ఇనస్పెక్టర్ రాజ్యలక్ష్మి, ఎస్ఐలు హనుమంతు, అరుణలు తెలిపారు. వాహనమును సీజ్ చేయడంతో పాటు, నల్లబెల్లం రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసులునమోదు చేసినట్లు తెలిపారు.

డీసీఎంను పట్టుకున్న అధికారులు

ఎస్సీ వర్గీకరణను ఉపసంహరించుకోవాలి

- మాలమహానాడు నాయకుల అరెస్టు
- భారత్‌బంద్ ప్రశాంతం..

నాగర్‌కర్నూల్ పోలీస్‌స్టేషన్‌లో నిరసన తెలుపుతున్న మాలమహానాడు నాయకులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 21 : ఎస్సీ,ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం నాగర్‌కర్నూల్‌లో చేపట్టిన బంద్ విజయవంతమైంది. బంద్‌కు బీఎస్పీ పార్టీ నాయకులు పాల్గొని మద్దతు పలికారు. బంద్‌కు పిలుపునిచ్చి ఆందోళన చేస్తున్న మాలమహానాడు నాయకులను పోలీసులు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో పలు దుకాణాలను మధ్యాహ్నం వరకు మూసి ఉంచారు. కార్యక్రమంలో బీఎస్పీ నుంచి అంతటి నాగన్న, కల్యాణ్, మాలమహానాడు నాయకులు గాజుల భాస్కర్ పాల్గొన్నారు.

రాజ్యాంగానికి వ్యతిరేకం

కొల్లాపూర్, ఆగస్టు 21 : సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై తీర్పు పునః సమీక్షించాలని మాల చైతన్య సమితి రాష్ట్ర నాయకుడు మద్దెల రాందాసు అన్నారు. బుధవారం భారత్‌బంద్‌లో భాగంగా కొల్లాపూర్ పట్టణంతో పాటు మండల పరిధిలోని విద్యాసంస్థలను బంద్ చేయించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ సమీపంలో రాస్తారోకో నిర్వహించారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 21 : రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం పార్లమెంట్‌లో బిల్లు పెట్టకుండా జాతీయ న్యాయస్థానం ఎస్సీ వర్గీకరణ చేయడం రాజ్యాంగానికి విరుద్ధమని ఉమ్మడి జాతీయ మాలల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జాతీయ మాలల సంఘాల పిలుపుమేరకు నిర్వహించిన బంద్ కార్యక్రమం ప్రశాంతంగా జరిగింది. అనంతరం పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గోరటిశ్రీను, సత్యనారాయణ, శేఖర్, స్వామి, నరేశ్, ప్రశాంత్, నాగరాజు, నరేశ్, మనోహర్, రవి, బాలరాజు ఉన్నారు.

లింగాలలో..

లింగాల, ఆగస్టు 21 : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలమహానాడు ఆధ్వర్యంలో మండలంలో బుధవారం నిర్వహించిన ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల బంద్ ప్రశాంతంగా జరిగింది. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తాసీల్దార్ తబితా రాణి, అందజేశారు. కార్యక్రమంలో బాలస్వామి పాల్గొన్నారు.

ఉప్పునుంతలలో

ఉప్పునుంతల, ఆగస్టు 21 : ఎస్సీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు నిర్ణయానికి నిరసనగా మాలమహానాడు ఆధ్వర్యంలో బంద్ విజయవంతమైంది. కార్యక్రమంలో కుర్మయ్య, రాంచంద్రయ్య, శ్రీనివాసులు, నిరంజన్ పాల్గొన్నారు.

వెల్దండలో..

వెల్దండ ఆగస్టు21 : ఎస్సీ వర్గీక్గకరణ ద్వారా మాలలకు అన్యాయం జరుగుతుందని మాలల ఐక్యవేదిక నాయకులు యాదగిరి, ఆనంద్, చెన్నయ్య ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఎస్సీవర్గీకరణను వ్యతిరేకిస్తూ బుధవారం ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో మాజీఎంపీటీసీ రాములు ఉన్నారు.

పెంట్లవెల్లిలో..

పెంట్లవెల్లి, ఆగస్టు 21 : సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ బుధవారం మాలల కులసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన భారత్‌బంద్‌ను విజయవంతం చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు వివిధ కులసంఘాల ఆధ్వర్యంలో బంద్‌చేయించారు. కార్యక్రమంలో మాలల చైతన్యసమితి తాలుకా అధ్యక్షుడు ఎర్రశ్రీను, కుమార్ ఉన్నారు.

బిజినేపల్లిలో..

బిజినేపల్లి, ఆగస్టు 21 : బిజినేపల్లిలో బుధవారం మాలమహానాడు ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. భారత్‌బంద్‌కు ఇచ్చిన పిలుపు మేరకు దుకాణాలు, పెట్రోల్‌బంక్‌లను మూసి ఉంచారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ఆందోళన నిర్వహించారు. కార్యక్రమంలో శివకుమార్, శేఖర్, జగన్, విష్ణు పాల్గొన్నారు.

బంద్ ప్రశాంతం

అమ్రాబాద్, ఆగస్టు 21 : ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు నిరసనగా బుధవారం దళిత, గిరిజన సంస్థ సంఘాలు భారత్ బంద్‌కు పిలుపునిచ్చాయి. అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో బంద్‌ను ప్రశాంతంగా ప